# హోమ్ స్వీట్ హోమ్ (5)

రోజూ మొగుడ్ని ఎలా ఏడిపించాలి మరియు వారిని ఎలా బోల్తాకొట్టించాలి అని ఎవరైనా పుస్తకం వ్రాయదల్చుకుంటే, ముందు నన్ను సంప్రతించండి.

చిన్నప్పట్నుంచీ వేడీన్నీళ్ళ స్నానంచేయడం అలవాటయితే చన్నీళ్ళు ఒంటికి మంచిదని చెప్పండి. మన ఋషులు అల్లాగే చేశారని చెప్పండి. ప్రవాహ జలంలో ఎలక్ట్రిసిటీ వుంటుంది. అందులో మునగ మనండి, సైన్సు చదువుకోకపోతే- అందులో విటమిన్లుంటాయని చెప్పండి, ఫరవాలేదు!

వేడీన్నీళ్ళ స్నానంచేసి అమ్మమ్మచేత వొళ్లురుద్దించుకుని బుగ్గలకు వెన్నరాసుకుని పెరిగిన వాడయితే మంగలిని పిలిచి అర్ధరూపాయిచ్చి అయ్యగారికి ఆదివారం. బుధవారం వొళ్ళుపట్టమని చెప్పండి. అలా చేయిస్తే - నిజంగా వొంటికి మంచిదే ఇంటోంచికదలలేదు. మంగలి వస్తున్నాడంటే భయపడిపోయి వచ్చి మీ వెనకాల దాక్కుంటాడు. గోచి పెట్టుకోమని వంటికి నూనె రాశాక ఓపూట మంగలి మీ వారి వొంటిమీద ప్యారీ చేస్తాడు. అప్పుడు బాలింతరాలికి పోసినట్టు రెండు మూడు బిందెల నీళ్ళుపోసి దిబ్బరొట్టో, మినపకుడుమో చేసి పెట్టారంటే రెండుగ్లాసుల మజ్జిగత్రాగి యింటో ఆంజనేయుల్లా నమ్మినబంటులా పడుంటాడు

కాలవలూ, చెరువులూ, తటాకాలు, సముద్రాలు ఈదేవాడైతే "సలసల క్రాగే చమురాకాదిది ఉష్ణరక్తకాసారం" అనిపించేలా ఉడుకు నీళ్ళు గిమ్మరించేయండి. నాజూకుతనం అలవాటు చేసుకోమని పల్లెటూరి బైతులా వుండొద్దని కర్టెన్ లెక్చర్లు దంచండి.

చన్నీళ్ళకు వేడీన్నీళ్ళు అన్నారుకదా పెద్దలు. ఆ రూలు పాటించండి.

ఎప్పుడైనా జలుబు దగ్గు జ్వరం వస్తే అమ్మమ్మలా పెద్ద స్త్రీలు గిన్నెడు కషాయంచేసి నోట్లో పోసెయ్యండి. నెత్తిమీద దభీదభీమొత్తండి. కళ్ళంట నీళ్ళు తిరిగితే ఆడపిల్లలా ఏడవద్దని గట్టిగా వార్నింగు యివ్వండి.

మీవారికి క్రాఫింగ్ మీరే దువ్వండి. స్టూలుమీద కూర్చో పెడితే అప్పుడాయన ఉఛ్వాసనిశ్వాసాలు మీ గుండెలకు వెచ్చగా తగుల్తాయి. బుగ్గలు చేత్తో పట్టుకుని నొక్కి నొక్కి ల జుట్టువాడయితే చక్కగా పాపిడితీసి సంతనాగా ఘుమఘుమలాడే హేరాయిలు రాసి మరీ దువ్వండి తల్లో దొంగపేలుకుక్కి నవ్వండి నవ్వించండి.

బోడిగుండు, పిచ్చి క్రాఫింగు. పిలకవాడయితే అప్పుడతన్నే మీకు రిబ్బన్ ముడి వెయ్యమనో పాపిడి తియ్యమనో. తిలకం దిద్దమనో పోరండి. మన అజంతా ఎల్లోరా ఖజురాహో-దిబ్బ-దిరుగుండం ఈ శిల్పాలలో చూస్తే స్త్రీ పురుషులు పరస్పరం అలంకరించుకోవడమనే విలాసక్రీడవుంది. టెన్ థవుజెండ్ రుపీస్ కట్నం తీసు కున్న మొగాడు ఆఫ్టరాల్ జడవేయడమన్నా చేతకాకపోతే - పుస్తకాల్లోనూ కథల్లోనూ తప్ప జీవితంలో శృంగారానికి చోటు లేదన్న మాట!

దేవుళ్ళకు సింగారం చేస్తారు. ఏకాంత సేవలు చేస్తారు. బొమ్మలకు, చెట్లకు చేనులకు పెళ్ళిళ్ళుచేసి ఆనందిస్తారు.

ఇన్నిచేసి జీవితంలో శృంగారానికి చోటు లేకుండా చేశారు, జీవితంలో శృంగారంవుంటే బూతని, పుస్తకాల్లో రాస్తే నీతి కాదని ఘొల్లున వాపోతారు.

టైమ్ లేదండి టైము....

పెళ్ళానికి జడవేసి బొట్టు కాటుక దిద్దమంటే పక్కికిలించి నవ్వుతున్నారా?

మీ ఆవిడచేత తలదువ్వించుకోడం ఒకవరం అని అనుకోక సిగ్గుపడి మెలికలు తిరిగి పోతున్నారా?

రోజూ నవ్వాలి, నవ్వుకోవాలి. ఒకళ్ళమీదొకళ్ళు పడిపోయి విర గబడి నవ్వేలా జోకులు వేసుకోవాలి.

కాని యితరులు మన్ని చూసి నవ్వకూడదు. నవ్వేలా మనం వుండకూడదు.

చల్ మోహన్‌రంగా అన్నట్లుండాలి.

ఇవన్నీ చేసి మీవారికి చల్ చ్రలెనవజవాన్ అని ఆఫీసుకి పంపిం చండి వో కిస్ పారేసి.

"పిల్లలు పెదిగాక, యింట్లో చుట్టాలున్నప్పుడు వో చాక్‌లేట్ చేతిలో పెట్టి పంపించండి పాపం! తీయగా వుండేది ఏదైనా పనికివస్తుంది.

మనవాళ్ళకి పబ్లిక్కుగానముద్దులు నయించవుట సన్నడిగితే డ్రామా ల్లోకూడా ముద్దులు ప్రవేశ పెట్టాలంటాను.

హీరో యిన్ని దొంగ మేకప్పులు చేసి గట్టిగా కావిలించుగుంటే పనికొస్తుంది (అప్పుడు మనకంట్రీ హాట్ కంట్రీ అన్న సంగతి సినిమా వాళ్ళకు జ్ఞాపకం వుండదు) ముద్దు పెట్టుకుంటే సభ్యతా సంస్కారం కాదుట.

మన దేవుళ్ళ సంగతి కనిపెట్టారా?

ఫరెగ్జాంపుల్ .... శివుడు పార్వతితో ఏకాంతంలో విహరిస్తూంటే, ఇన్సూరెన్స్ ఏజంట్ లా, నాటకాలకు, బెనిఫిట్ షోలకు టికెట్లు అమ్మే వాడిలా వొచ్చి యిప్పుడే అయ్యగార్ని చూడాలి అంటారు మునులు. అయ్యగారు ఏకాంతంలో వున్నారు అని గేటువాళ్ళుచెప్పారు. ఇంత కండ కావరమా అని ఆ యాంగ్రీ మునులు పార్వతీపరమేశ్వరులను శపించి పారేస్తారు వరులుగా పుట్టమని. దేవతలకు చావులేదు కాబట్టి అమ

రులకు వియోగం బాధలేదు. వియోగంలేని సంయోగానికి డ్రమేటిక్ ఎఫెక్టు వుండదు. అందుచేత దేవతలు సైతం నరులుగా పుట్టి ఆ బాధలు పడ్డారు.

అంచేత స్వర్గం వేరు ఇల్లు వేరు. గృహమేకదా స్వర్గసీను అన్న మాట తప్పు స్వర్గస్థు లయారు అనేమాట తప్పుకదా! ఆ ప్రేయసీ ప్రియులు స్వర్గసీమలో విహరిస్తున్నారు. అంటే నిజంగా చచ్చారన్నమాట.

యువతీ యువకుల్ని సంప్రదాయం మురికి గుంటల్లో పడేసి, మతం మత్తుమందు జల్లి మనవాళ్ళ జీవితంలోని 'ధాం' (ధారమ్) నంతా అణగద్రొక్కేశారు.

"ట్రెడిషన్" అనేదిపీకమీద కత్తిలా వ్రేలాడుతూ వుంటుంది.

అంచేత జీవితం సంప్రదాయాల మురికి గుంటలో పడకుండా ప్రతి మొగుడూ ప్రతి పెళ్ళాం ఈ భూమ్మీద వున్నంతకాలం జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. ఎంచేతనంటే స్వర్గం లేదు కనుక ఉన్నా అది చెడ్డది. చచ్చాకే అక్కడికి వెళ్తాం.

హోమ్ స్వీట్ హోమ్ భూమ్మీదే-

కరకజ్జం కొనుక్కోండి పిడతక్రిందపప్పు. మిరపకాయ బజ్జీలు తినండి. జీళ్ళు జంతికలు బావుంటాయి (చేతికర్రలు ముక్కుపొడుం డబ్బాలు జరీకండువాలు చెప్పేది నమ్మకండి.)

ఎంచేతంటే మళ్ళా చెబుతున్నా: ట్రెడిషన్ అనేది పీకమీద కత్తి అంచేత - ఆడండి: పాడండి. ఎగరండి ఆకాశంలోకి- దూకండి ప్రవాహంలోకి, పాత వాసనల్నుంచి దూరంగా పరుగెత్తండి! సంతోషంతో గెంతండి. గిల్లుకోండి! కొట్టుకోండి! తిట్టుకోండి!

గుడ్ బై!